ప్రజాశక్తి

బుధవారం 9 ఆగస్టు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







విజయవాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వాణిమోహన్

అక్టోబర్ 2 నుండి క్రీడా సంబరాలు

38 రోజులపాటు 'ఆడుదాం ఆంధ్ర'

యువజన సర్వీసుల ముఖ్య కార్యదర్శి వాణి మోహన్

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : యువతలో క్రీడా స్ఫూర్తిని వెలికితీసి ఉత్తమ క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలను విజయవంతం చేసుందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జి.వాణి మోహన్ కోరారు. విజయవాడలోని కలెక్టర్ విడిది కార్యాలయం, మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో వాణి మోహన్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు రాష్ట్రవ్యాప్తంగా 11 వేల గ్రామ సచివాలయాలు, 4 వేల వార్డు సచివాలయాల పరిధిలో ఈ క్రీడా సంబరాలను నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 2 నుండి 38 రోజుల పాటు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబాడీ, ఖో-ఖో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడా సంబరాల నిర్వహణకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ, మండల స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామన్నారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్ డిల్లీరావు, పి.రాజాబాబు మాట్లాడుతూ అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు గ్రామ స్థాయిలోను, అక్టోబర్ 9 నుండి 23 వరకు మండల స్థాయిలోను, అక్టోబర్ 24 నుండి 29 వరకు నియోజకవర్గ స్థాయిలోను, అక్టోబర్ 30 నుండి నవంబర్ 3 వరకు జిల్లా స్థాయిలోను పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో నియెజకవర్గ స్థాయిలో గెలుపొందిన టీమ్ క్రీడాకారులకు (మిగతా 6లో)

బహిరంగ సభకు హాజరైన మహిళలు; సభలో ఐద్వా నేతలు (అంతర్‌చిత్రంలో)



హింసలేని సమాజాన్ని నిర్మిద్దాం

'మహిళల పోరుయాత్ర' సభలో కళారూపాల ప్రదర్శన **తరలివచ్చిన వందలాది మంది మహిళలు**

ప్రజాశక్తి-విజయవాడ : "హింసపై మహిళల పోరు యాత్ర" ముగింపు సభ స్థానిక జింఖానా గ్రౌండ్‌లో మంగళవారం జరిగింది. ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది మంది మహిళలు తరలివచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా, కృష్ణాజిల్లా, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూల్, అనంతపురం,విశాఖ తదితర జిల్లాల నుంచి వందలాది మంది హాజరయ్యారు. ఐద్వా సభ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి అప్పన్న నేతృత్వంలో ఆయా జిల్లాల నుంచి విచ్చేసిన పిఎన్ఎం మహిళా దళాల కళాకారులు పాల్గొని ఆట-పాట, కోలాటం ప్రదర్శనలు ఇచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా నుంచి పది మంది మహిళా దళం కళాకారులు ప్రదర్శించిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. అలాగే "ఓ మహిళా మౌనమేలా" అనే అంశంపై డ్యాన్స్ ప్రదర్శించారు. మహిళా గర్జన (స్క్రిప్ట్)లో పది మంది పాట పాడారు. కోలాటం, రెండు పాటలు స్క్రిప్ట్ తాడేపల్లి నుంచి విచ్చేసిన దళం సభ్యులు పాడారు. బస్ జాతాలో అనంతపురం నుంచి వచ్చిన పిఎన్ఎం కళాకారులు కృష్ణవేణి మరో 10 బృందం మణిపూర్ ఘోరమైన సంఘటనపై ప్రదర్శించిన మహిళా గర్జన కళారూపం విశేషంగా ఆకట్టుకుంది. 'ఎక్కడ వచ్చింది స్త్రీ జాతికి స్వాతంత్ర్యం' అనే అంశంపై ఐదుగురితో కూడిన కళాకారులు డ్యాన్స్ ప్రదర్శించారు. తాగుబోతుల ద్వారా అటు ఇంట్లో, (మిగతా 6లో)

'రాంకో'కు సున్నపురాయిపై

ప్రజాభిప్రాయ సేకరణ

ఉద్యోగ అవకాశాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి : ఎంఎల్‌ఎ సామినేని

కాలుష్యం, ఉద్యోగాల కల్పనపై 'రాంకో' అవాస్తలు చెబుతోంది : సిపిఎం నాయకురాలు నాగమణి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాంకో సిమెంట్ లిమిటెడ్‌కు మండలంలోని రావిరాల గ్రామ సమీపంలో గల సున్నపురాయి కేటాయింపుపై మంగళవారం పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాంకో యాజమాన్యం వారు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ సున్నపురాయి గని కోసం 124.33 హెక్టార్లలో ఏడాదికి 0.115 మిలియన్ టన్నుల సున్నపురాయి ఉత్పత్తికి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్లు చెప్పారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కాలుష్యం లేకుండా సున్నపురాయి ఉత్పత్తి చేస్తామని, సిఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివద్ధి చేస్తున్నామని, ఫ్యాక్టరీ పరిసర ప్రాంత గ్రామాలైన ధర్మవరప్పాడుతండా, చిల్లకల్లు, జయంతిపురం, రావిరాల, కె.అగ్రహారం, బూదవాడ, ముక్త్యాల గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో ఆయా గ్రామాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

ఉద్యోగావకాశాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి : ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలలో స్థానికులకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని వివిధ పరిశ్రమల వారు ఇతర రాష్ట్రాల నిరుద్యోగులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇది సమంజసంకాదని అన్నారు.

ఉద్యోగ అవకాశాలు, కాలుష్యంపై 'రాంకో' అవాస్తవాలు చెబుతోంది సిపిఎం జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి

సిపిఎం జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ రాంకో సిమెంట్స్ వారు ఇప్పటివరకు మూడు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహించారని, ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మీరు ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు ? ఎంతమందికి ఇచ్చారు, ఆ ఉద్యోగాల్లో పర్మినెంట్‌వి ఎన్ని ఉన్నాయెూ చెప్పాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ చుట్టూ ఉన్న గ్రామాల్లో నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారో గుర్తించి (మిగతా 6లో)



'పిఎం స్వానిధి'ని

సద్వినియోగం చేసుకోండి

ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వీధి విక్రయదారుల ఆత్మ నిర్భర నిధి (పిఎం స్వానిధి) పథకం ద్వారా చిరు వ్యాపారస్తులకు లబ్ది చేకూర్చాలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. ఎస్ఎల్‌బిసి, యుబిఐ (జిల్లా లీడ్ బ్యాంక్), మెప్మా, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కెడిసిసి బ్యాంకు కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం 'పియం స్వానిధి' పథకంపై బ్యాంకర్లు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాది విష్ణు మాట్లాడుతూ నగరంలో వీధి వ్యాపారస్తులు, తోపుడు బండ్ల ద్వారా విక్రయాలు (మిగతా 6లో)

కార్యక్రమంలో మాల్లాది విష్ణు తదితరులు



జాతీయ పురస్కారానికి అనుములంక గ్రామం ఎంపిక



ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని అనుముల లంక గ్రామం జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు కృష్ణా ఎన్టీఆర్ జిల్లాల జల జీవన్ మిషన్, (జేజేఎం) కో-ఆర్డినేటర్లు జి.రామ కృష్ణ, ఎం.నాగేశ్వర రావు మంగళవారం తెలిపారు. గ్రామంలో సంపూర్తి మంచినీటి సరఫరా, నీటి యాజమాన్యం, నీటి భద్రత తదితర అంశాలపై జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు వివరించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రపతి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నారు. ఈ ప్రశంశా పత్రాన్ని అనుములంక గ్రామ సర్పంచ్ హత్తునూరి దీప్తి అందుకోనున్నారు. దేశవ్యాప్తంగా 50 గ్రాములు ఈ పురస్కారానికి ఎంపిక కాగా,ఎన్టీఆర్ జిల్లా నుండి ఒకే ఒక గ్రామం, అది అనుములంక కావడం విశేషం.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ 21వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి మంగళవారం తన కార్యాలయంలో అసోసి యేషన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసిలు వై.రామచంద్రరెడ్డి, బి.లోకేశ్వరరెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం. గోపాల కృష్ణ, కార్యదర్శి గంధం పుల్లయ్య, ఆర్టీసీ ఎంప్లాయిస్ నాయకులు ఏవి రెడ్డి, డి.రాంబాబు, ఐసిడిఎస్ వాసుబాబు, కృష్ణ బాబు, రిటైర్డ్ ఉద్యోగి గద్దల యేసురత్నం, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

'12' గంటల సామూహిక నిరసన దీక్ష



కర పత్రాలు విడుదల చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి - కంచికచర్ల : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12వ తేదీన విజయవాడలో జరగనున్న 12 గంటల సామూహిక నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ వేముల బిక్షమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కంచికచర్ల మండల వనరుల కేంద్రం వద్ద ఇతర ఫ్యాప్టో నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకుల విక్టరీ నగేష్, అంజిరెడ్డి, శ్రీరామమూర్తి. ఎపిటిఎఫ్ 257 నాయకులు మురళీధరరావు, సోహెయిల్ యుటిఎఫ్ నాయకులు కొపూరి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు మంగళవారం పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బుద్ద వెంకన్న కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, వెంకన్న కుమారుడు వరుణ్ బాబు , తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, టిడిపి నాయకులు ఉమ్మడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు .

డివిఆర్ కాలనీలో తాగునీరు సరఫరా



నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

ప్రజాశక్తి - నందిగామ : నంది గామ 18 వ వార్డు డివిఆర్ కాలనీ క్వారీ గుంటలో నివసి స్తున్న ప్రజలకు మంగళ వారం ట్యాంకర్ల ద్వారా మంచి నీరు పంపిణీ చేశారు. కాలనీలో నిత్యం మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది. పంపులు సక్రమంగా రాకపోవడతో ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. గత వారం రోజుల నుంచి పంపులు రావటం లేదు. వాటర్ ట్యాంక్ రాకపోవడంతో ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. పలువురు మహిళలు మంచి నీరు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మంచి ట్యాంకరు ద్వారా మంచి నీరు పంపిణీ చేశారు. డివిఆర్ కాలనీ టిడిపి నాయకులు తోటకూర సూర్యనారాయణ దగ్గర వుండి మంచి నీరు పంపిణీ చేశారు.

పూడిక తీత పనుల పరిశీలన



ఎర్ర కాలువ, వేపల వాగు పూడికతీత పనులను పరిశీలించిన ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ఎర్ర కాలువ, వేపల వాగు ఉడికతిత పనులను మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 40 లక్షల రూపాయలతో పట్టణంలోని ఎర్ర కాలువ, వేపల వాగులో పూడికతీత పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, తన్నీరు నాగేంద్ర, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు మొరే వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బంగారం, నగదు చోరీ



పగలగొట్టిన బీరువా

ప్రజాశక్తి - కంచికచర్ల : పట్టపగలు మూసి ఉన్న ఇంటి తలుపులు తెరచి బీరువా బద్దల కొట్టి రూ.80 వేలు నగదు ఐదు కాసుల బంగారం దొంగిలించిన ఘటన మండలంలోని పరిటాల శివారు దొనబండ గ్రామంలో జరిగింది. దొనబండ జాతీయ రహదారి పక్కన నివాసముంటున్న ఆరేపల్లి మాణిక్యమ్మ మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి ప్రార్థన చేసుకునేందుకు సమీపంలోని చర్చికి వెళ్లి తిరిగి మధ్యాహ్న సమయంలో ఇంటికి వచ్చేసరికి తాళం వేసిన తలుపు తెరిచి ఉండటం చూసిలోనికి వెళ్లి చూడగా బీరువా బద్దలు కొట్టి లాకరు తెరిచి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన విధానం పరిశీలించారు. బీరువాలో భద్రపరిచిన 80 వేల రూపాయల నగదు ఐదు కాసుల బంగారం చోరీకి గురైనట్లు మాణిక్యమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కంచికచర్ల ఎస్ఐ పి.సత్య వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టపగలు మూసి ఉన్న ఇంటిని చోరీ చేసిన ఘటన స్థానికంగా కలవర పాటును కలిగించింది.

భూములను కాపాడుకునేందుకు పోరాడాలి



మాట్లాడుతున్న కళ్యాణ్

ప్రజాశక్తి - మైలవరం : మన భూములను కాపాడుకునేందుకు పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, భూ సమస్యల సాధనకు సంయుక్త కార్యాచరణ రూపొందించేందుకు భూ పోరాట నాయకులు సందిపాము పౌలు అధ్యక్షతన మంగళవారం స్థానిక గాంధీ గ్రంథాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లేని పేదలందరికీ మిగులు భూములు పంచాలని పేదల దగ్గర ఉన్న భూములను కాజేసే జీవోలను తెస్తున్నారన్నారు . దళితులు భూముల కోల్పోతే ప్రభుత్వమే తిరిగి ఆ భూమిని వాస్తవ లబ్ధిదారునికి, వారి వారసులకు అందజేయాలన్నారు. అసైన్డ్ చట్టం దళితుల భూములకు కవచ కుండలం లాంటిది దన్నారు. ఇలాంటి చట్టాన్ని మరింత బలోపేతం చేసి అమలు చేయాల్సింది పోయి భూస్వాముల ఒత్తిడికి తలొగ్గి చట్టం మార్చటం దళితులకు ద్రోహం చేయడమేనన్నారు. అనంతరం చట్ట సవరణ వ్యతిరేకిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 9 ప్రతులను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరు రవికిరణ్, భూ పోరాట నాయకులు యేసు, అబ్రహం, లాజరు, యోహాను, గురజాల రామారావు, ముత్తయ్య, కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎల ధర్నా



తిరువూరులో ధర్నా చేస్తున్న విఆర్ఎలు

ప్రజాశక్తి- నందిగామ, తిరువూరు: నందిగామ డివిజన్ పరిధిలో ఉన్న విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం విఆర్ఎలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ విఆర్ఎల సంఘం జిల్లా కన్వీనర్ కుక్కల శీను మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా మన రాష్ట్రంలో విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం 26 వేలివ్వాలన్నారు. డిఎను వేతనం నుండి మినహాయించడానికి విరమించుకోవాలని, రికవరీ చేసిన డిఎల్‌ను విఆర్ఎలకు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 16 80 ప్రకారం 65 సంవత్సరాలు పైబడిన మరణించిన విఆర్ఎల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 13 ప్రకారం ఇంటర్ క్వాలిఫికేషన్ మీద విఆర్ఎలకు విలేజి రెవెన్యూ ఆఫీసర్గా వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. జిల్లా డివిజన్, మండల పరిధిలో ఉన్న అటెండర్స్ నైట్ వాచ్మెన్, చైన్‌మెన్ పోస్టులు విఆర్ఎల చేత భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వీఆర్ఏ సంఘం నాయకులు జగ్గయ్యపేట మండలం కార్యదర్శి లక్షణ, ప్రభాకర్, కుమార్, నందిగామ నుండి గురవయ్య, పార్వతి, జానకి రామయ్య, జాన్ బి. తదితరులు పాల్గొన్నారు. తిరువూరు ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి, గ్రామ సేవకుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.సిహెచ్. శ్రీనివాస్ దీక్షా శిబిరాన్ని సందర్శించి తెలంగాణ మాదిరిగా మన రాష్ట్రంలోని గ్రామ సేవకులకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బలగాని వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, ఆకుల రవి, వీఆర్ఏ సంఘం రెవిన్యూ డివిజన్ అధ్యక్షు లు ముచ్చింతల రాంబాబు, కమిటీ సభ్యులు రామకష్ణ, షేక్ జాన్వి, నరసింహారావు, చిం తల వెంకటేశ్వరావు, జమలమ్మ, సౌజన్య, శే షయ్య, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ గ్రామాలను సందర్శించనున్న జాతీయ బృందం



చర్చిస్తున్న జలజీవన్ మిషన్ బృందం

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని జల జీవన్ మిషన్ పథకానికి మంజూరైన ఆరు గ్రామాలను జాతీయ బృందం సందర్శించనున్నట్లు కష్ణ, ఎన్టీఆర్ జిల్లాల జేజేఎం కో-ఆర్డినేటర్లు జి.రామకష్ణ, యం.నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం గంపలగూడెం వచ్చిన సందర్భంగా సదరు అధికారులతో మాట్లాడుతుండగా పలు విషయాలు వెల్లడించారు. మండలంలోగొల్లపూడి, కనుమూరు, మేడూరు,రాజవరం, వినగడప, అను ములంక, చెన్నవరం గ్రామాలు ఎంపికైన విషయం తెలిసిందే. ఆయా గ్రామాల్లో 8 రకాల అంశాలపై సదరు జాతీయ బందం పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీ లోపల ఈ బందం పర్యటించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మంచినీటి సరఫరా డివిజనల్ అధికారి స్వామి నాయక్, ఎంపీడీవో వై పి రెడ్డి, ఆ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ బి చిన్నబ్బాయి ఉన్నారు.



తనిఖీ చేస్తున్న ఇఒ

ప్రసాదం, అన్నదానం తనిఖీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో నిత్యం జరిగే ప్రసాదం తయారీ విభాగం, అన్నదాన విభాగాన్ని మంగళవారం ఆలయ ఇఒ భ్రమరాంబ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రసాదాలు మరియు వాటి ముడి సరుకుల నాణ్యతను మరియు ఇతరములు పరిశీలించారు. అనంతరం సదరు విభాగాల సిబ్బందికి తగు సూచనలు చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓరుగంటి పూజ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పట్టణంలో ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా చిన్నారులకు కొనసాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, లక్ష్మీ తిరుపతమ్మ, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఊర చెరువు అభివద్ధి నిర్మాణ పనులను, జగ్గయ్యపేట పట్టణం ఆటోనగర్ సమీపంలో నూతనంగా నిర్మించే హైవే బస్టాండ్ నిర్మాణ పనులను మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, ఆయన తనయులు నియోజక వర్గ యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని స్థానిక చెరువు బజార్‌లో మూడు కోట్ల రూపాయలతో జరుగు తున్న చెరువు అభివద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం సామినేని ఉదయ భాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ అభివద్ధిలో భాగంగా ప్రముఖ పర్యాటక కేంద్రం గా జగ్గయ్యపేట చెరువును అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే చెరువు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ తదితర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

రహదారి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని దేవుని చెరువులో నీ రహదారిని సిసి రహదారిగా అభివృద్ధి చేసేందుకు రూ.40 లక్షలతో మంగళ వారం పలువురు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గడపగడపకు కార్యక్ర మం నిర్వహించగా స్థానిక శాసన సభ్యులు వసంత కష్ణ ప్రసాద్ దష్టికి రహదా రులను అభివద్ధి చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వసంత కృషితో 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసమే తాము కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజు భార్గవి, జడ్పిటిసి తిరుపతి రావు, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - నందిగామ : ఎన్టీఆర్ జిల్లా 108 సిఐటియు అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులుగా జల్లేపల్లి యుగంధర్, గౌరవ అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా జనరల్ సెక్రెటరీ కూరపాటి.రాఘవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆముదాల శ్రీనివాసరావు, కోశాధికారి నల్లగట్ల సమర్పణరావు, ఉపాధ్యక్షులుగా భోగి.వినయ్ కుమార్ ఎన్నికయ్యారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

ప్రజాశక్తి-గన్నవరం : నిబంధనలకు పూర్తి విరుద్ధంగా అపార్ట్మెంట్ నిర్మాణం చేసి సిఆర్‌డిఏ అధికారులను సైతం బురిడీ కొట్టించిన ఓ వ్యక్తి వ్యవహారం గన్నవరం విద్యానగర్ లో వెలుగు చూసింది. సిఆర్ డి ఏ 'లీల"ల్లో ఇదొకటిగా చెప్పవచ్చు. అపార్ట్మెంట్ పరిశీలనకు వచ్చిన సిఆర్‌డిఏలోని ఓ అధికారిని సొమ్ముతో సర్దుబాటు చేశారనే మాట వినిపిస్తోంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే... గన్నవరం విద్యానగర్ లో నారాయణ స్కూల్ కి సమీపంలో.. ధనంజయరావు అనే వ్యక్తి బిల్డర్ తో కలిసి 340 గజాల స్థలం అంటే 7సెంట్లులో ఐదు అంతస్తులు కట్టారు. ట్రిబుల్ బెడ్ రూములు కలిగిన బ్లాకులను ఎనిమిది పూర్తి చేశారు. ఇక్కడ వరకు బాగానే ఉంది కదా అనుకుంటున్నారా? అసలు విషయం లోకి చుస్తే.. ధనుంజయరావు వారి కుటుంబ సభ్యులు పోగొలు బేబి పేరుతో జిప్లస్2కి సిఆర్‌డిఏ నుంచి అనుమతి తీసుకున్నారు. అదేవిధంగా మదుల పేరుతో జి ం2 కి అనుమతి పొందారు. దీని ప్రకారం విడివిడిగా భవన నిర్మాణం చేయాల్సి ఉన్నది. అయితే ధనుంజయ రావు తెలివిగా రెండు అనుమతులను పక్కన పెట్టి జి ప్లస్ ఫోర్ కింద 8 బ్లాక్ లతో ఒకే అపార్ట్మెంట్ నిర్మాణం చేయించారు. ట్రిబుల్ బెడ్ రూములు బ్లాక్లు కట్టి అమ్మకానికి పెట్టారు. వీటిని ఎవరైనా కొనుగోలు చేస్తే తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్ నిర్మాణం చేయడంపై సి ఆర్ డి ఏ అధికారులు పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా సిఆర్డిఏ అనుమతి కోసం పెట్టిన దరఖాస్తులో మెయిన్ రోడ్డు 24 అడుగులు ఉండగా, తమ స్థలంలో ఆరు అడుగులు కలిపి 30అడుగుల రోడ్డుగా చూపించారు. ఆచరణలో ఆరు అడుగులు స్థలం రోడ్డుకు వదలకుండా అపార్ట్మెంట్ కట్టేశారు. అనుమతి ప్రకారం జి ప్లస్ టు కి ఒక బ్లాకు సపరేటు మెట్లు, లిఫ్ట్ పెట్టాలి. అలాగే రెండో అనుమతికి అదేవిధంగా ఒక బ్లాకు,మెట్లు, లిఫ్టు కట్టాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇవేమీ లేకుండా మధ్యలో మెట్లు పెట్టి, ఒక లిఫ్ట్ కి అవకాశం ఇస్తూ నిర్మాణం చేయడం పూర్తి విరుద్ధం. దీనిలో అపార్ట్మెంట్ కొనుగోలు చేస్తే తర్వాత సిఆర్డిఏ నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడంతో పాటు బ్యాంకర్లు ఇబ్బంది పెడతారు. ఈ విషయాలు తెలిసిన అధికారులు పట్టించుకోకపోవడం సరికాదనే వాదన ఉంది. పంచాయతీ రోడ్డును కూడా ఆక్రమించారని విమర్శ ఉంది. ఈ విషయమై సిఆర్‌డిఏ అధికారి సాయిలీలను వివరణ అడిగేందుకు ఫోన్ చేయగా స్పందించలేదు. ఏపీఓని అడగమని సలహా ఇచ్చారు. సి ఆర్ డి ఏ "లీల"ల వ్యవహారంలో వేలాది రూపాయల సొమ్ము చేతులు మారిందని ఆరోపణలు ఉన్నాయి.



నిబంధనలకు విరుద్ధంగా కట్టిన అపార్ట్మెంట్

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-గూడూరు : సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు వస్తాయని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (సేంద్రియ సాగు) కె.పార్ధసారధి అన్నారు. గూడూరు మండలం తరకటూరు గ్రామము లో మంగళవారం జరిగిన పొలంబడిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియం వైపు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందన్నారు.సహజ వనరులనుపయోగించి ఎటువంటి రసాయన ఎరువులను, పురుగు మందులను ఉపయోగించకుండా పండిన పంట ఉత్పత్తు లకు మార్కెట్ లో మంచి గిరాకీ వుందని, రేపటి తరం ఆరోగ్యం కోసం సేంద్రియ వ్యవసాయం దాని ఉత్పత్తు ల వాడకం తప్పనిసరి అన్నారు. ఈకార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జివి శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం

కంకిపాడు : కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో దేవినేని ఆర్మీ లయన్, ఇంజనీర్.రావి.సురేష్ బాబు ఆధ్వర్యంలో పాతూరి పావనికి తండ్రి చనిపోవడంతో పావనికి చదువుమీద ఉన్న ఆసక్తిని గమనించి ఆ అమ్మాయికి ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్బంగా రావి సురేష్ బాబు మాట్లాడుతూ 25సంవత్సరాల ప్రజా సేవ తనకు ఎంతో సంతప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రావి. సాంబశివరావు, రావి.అప్పారావు, రావి.నాంచారయ్య, రావి.రాజేష్, గోరంట్ల. నరేంద్ర, యనమదల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 107, 108లను వెంటనే ఉపసంహరించాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : కొత్త మెడికల్ కాలేజీలలో జీవో నంబర్ 107, 108 అమలుతో ఎస్సి, ఎస్టి, ఓబీసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారనికాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో లను ఉపసంహరించు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై 19 వ తేదీ చడీచప్పుడు లేకుండా ప్రవేశ పెట్టిన జీవోలు 2023-24 విద్యా సంవత్సరంలో కొత్తగా సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోట అనే రెండు కొత్త కేటగిరీలు చేర్చి వాటికి 50 శాతం (సెల్ఫ్ ఫైనాన్స్ 35 శాతం, ఎన్ఆర్ఐ 15 శాతం) సీట్లు కేటాయించిందన్నారు. ఈ రెండు కేటగిరీల సాధారణ రిజర్వేషన్లు వర్తించవని స్పష్టంగా జీవోల ఉద్దేశమని వివరించారు. కొత్త జీవోతో సెల్ఫ్ ఫైనాన్స్ , ఎన్ఆర్ఐ కృతగిరిలలో ధనికవర్గాల విద్యార్థులకు మాత్రమే మెడికల్ విద్య అందుబాటులో ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 107,108 జీవోలు రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం కోక నారాయణ పాలెం అగ్రికల్చర్ కల్చర్ అసిస్టెంట్ కె ప్రతాప్ మీద చర్యలు తీసుకోవాలని కొకనారాయణ పాలెం రైతులు గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు కు పిర్యాదు చేశారు.ఇదివరకు ఇలాగే 2022 2023 సంవత్సరంలో కూడా ఫిర్యాదు చేశారు. సచివాలయానికి అందుబాటులో ఉండకపోవడం, ఫోనుకి అందుబాటులోకి లేకపోవడం, సచివాలయ స్టాప్ ఫోన్ చేసిన, మండల వ్యవసాయ శాఖ అధికారి ఫోన్ చేసిన, అందుబాటులో రైతులు తెలిపారు. అయితే ఇటీవల భారీ వర్షం కారణంగా వరి దెబ్బతిన్న రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ ని కలవడానికి వెళితే వారం రోజులుగా అగ్రికల్చర్ అసిస్టెంట్ అందుబాటులో లేరని అన్నారు. జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీ డైరెక్టర్ తలుపులు వెంకట కష్ణారావు, ఆర్బికే చైర్మన్ పరణం మహాలక్ష్మి నాయుడులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నారికేడాలపాలెం సర్పంచ్ జంపన రమాదేవి, ఆర్బికే చైర్మన్ కొల్లు సాంబశివరావు, బండి ప్రతాప్, జంపన అవినాష్, వేమూరి స్వామి నాయుడు, కాలిశెట్టి రమేష్, రైతులు పాల్గొన్నారు.





ధర్నా చేస్తున్న శీలం రామారావు

పెన్షన్ మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - మొవ్వ : మండల కేంద్రమైన మొవ్వ జె.జెనగర్‌లో కుష్టు వ్యాధి సోకిన శీలం రామారావు కష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు శీలం ప్రకాశరావుతో కలిసి సోమవారం ఎండిఓ కార్యాలయం వద్ద బైటాయించి నిరసన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ వ్యాధి సోకడం మూలంగా భార్యా పిల్లలు వదిలి వెళ్ళిపోయారని, ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పింఛన్ మంజూరు చేయకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎనిమిది నెలల క్రితం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మొవ్వలో నిర్వహించిన శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ వద్ద తన విషయం ప్రస్తావించగా దీనిపై అధికారులును ఆదేశించారని కానీ ఇంతవరకు ఏ విధమైన స్పందన కానరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ సమాచారాన్ని తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ ఈ సమాచారాన్ని డీఎంహెచ్వో దష్టికి తీసుకెళ్లారు ఆమె స్పందించి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఎండిఓ జి సుధా ప్రవీణ్ సైతం హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

రెండోరోజూ విఆర్ఎల ధర్నా

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : గ్రామ రెవెన్యూ సహాయకులకు దీర్ఘ కాలంగా పెండిగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ చేపట్టిన నిరసన ధర్నా రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొడ్డు వెంకట రత్నం, చాట్ల రమేష్ లు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని గత టిడిపి ప్రభుత్వంలో పోరాటాలు చేస్తున్న తమకు అప్పుడు ప్రతి పక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి పోరాటాలకు సంఘీభావం తెలిపి తాను అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని నాలుగున్నర ఏళ్ల గడుస్తున్నా ఒక్క హామీ కూడా నేర వెర్చలేదన్నారు. పైగా టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన అరియర్స్ లో కోత పెట్టారని, ఇది దుర్మార్గమన్నారు.



ఆందోళన చేస్తున్న విఆర్ఎలు

కాబట్టి ఇచ్చిన హామీ మేరకు సమస్యలన్నీ పరిష్కరించాలని లేదంటే రానున్న రోజుల్లో దశల వారీగా ఉద్యమాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు నగర కార్యదర్శి సి హెచ్ జయరావు లు సంఘీభావం తెలిపిన ఈ ధర్నా లో వెన్నా వెంకటేశ్వరావు, రాఘవులు,జాన్సీ,అరుణ, జిల్లా నాలు మూలాల నుండి విఆర్ఏలు పాల్గొన్నారు.

నగదు మోసం కేసులో వ్యక్తి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రైతుల వద్ద ధాన్యం, అపరాలు కొనుగోలు చేసి డబ్బులు ఎగ్గొట్టి కనివించకుండా తిరుగుతున్న నెక్కంటి శ్రావణ్ కుమార్ ను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి మురళీధర్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శ్రావణ్ కుమార్ ది పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు ప్రాంతమని, డిగ్రీ వరకు విద్యను అభ్యసించిన శ్రావణ కుమార్ వ్యవసాయం చేసుకొనేందుకు బళ్ళారి వెళ్లారని అక్కడ కొంతకాలం ఉండి తిరిగి ఏలూరుకు వచ్చి అక్కడ కొబ్బరికాయల వ్యాపారం, కైకలూరులో చేపల వ్యాపారం, కాకినాడలో థర్మకోల్ బాక్సులు వ్యాపారం చేసేవాడన్నారు. అది లాభసాటిగా లేకపోవడంతో ఏలూరులో పరిచయమైన ఒక వ్యక్తి ద్వారా 2021లో దివిసీమకు వచ్చి కోడూరులో ఫర్నిచర్‌షాపు పెట్టి స్థానికులతో పరిచయం పెంచుకొని మినుములు, ఒడ్లు కొనుగోలు చేసి కొంత డబ్బు ముట్ట చెప్పి మిగిలింది ఎగ్గొట్టేవాడు అన్నారు. కాగా అవనిగడ్డ రామకోటి పురం గ్రామానికి చెందిన తోట శ్రీహరితో పరిచయం ఏర్పాటు చేసుకొని అతని ద్వారా రూ 20 లక్షల వరకు అప్పుగా తీసుకున్నాడని, కారు, మోటార్ సైకిల్ కూడా తీసుకువెళ్లినట్లు శ్రీహరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు. దీంతో నిందితుడిని అరెస్టు చేశామని ఆయన వివరించారు. అవనిగడ్డ ఎస్సై జి రమేష్, కోడూరు ఎస్సై రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విద్యుత్ సెక్షన్ పరిధిలో గుణదల ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. హరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం విజిలెన్స్ అధికారులు, ఆపరేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2701 సర్వీసులను 39 బందాలుగా విడిపోయి తనిఖీలు చేశారు. అధికలోడు వాడుతున్న 99 సర్వీసులు గుర్తించి వీరికి 5,58,000 అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. విద్యుత్ చోర్యం సామాజిక నేరమని. విద్యుత్ చోర్యం చేస్తే వివరాలను 9493174266, 9440812091 ఈ నెంబర్లకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ విజిలెన్స్ డి ఈ ఈ బి. నవీన్ కుమార్, ఆపరేషన్ డి ఈ ఈ బాలాజీ , ఏఈఈ వెంకటరాజు., జేఈ రాజేష్ పాల్గొన్నారు.

అక్రమ దస్తావేజుల రద్దుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు రైతు ఫిర్యాదు

ప్రజాశక్తి-గన్నవరం : తనకు చెందిన వ్యవసాయ భూమి 2.98 ఎకరాల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా చూపిస్తూ అక్రమంగా రిజిస్ట్రేషర్ చేసిన దస్తావేజులను రద్దు చేయాలని కేసరపల్లి గ్రామానికి చెందిన రైతు ఎం.వి.ఎల్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు. క్షత్రియ లీలాబాయి, షేక్ ఇంతియాజుద్దీన్, మహమ్మద్ ఫరూక్, గురువింద పల్లి రవికుమార్ పేరుతో గన్నవరం సబ్ రిజిస్టర్ ఆఫీసులో 2007 లో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్లు 5648, 5650, 5652, 5653 లను రద్దు చేయాలని విన్నవించారు. గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 1996లో మేక వెంకట సామ్రాజ్యలక్ష్మి ద్వారా ఆర్ఎస్ నెంబర్ 34 బై 4బి లో 3.43 ఎకరాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. అయితే సదరు భూమిలో 2000 సంవత్సరంలో జాతీయ రహదారి విస్తరణ కోసం 0.45 సెంట్లు తీసుకొని పరిహారం కింద రూ.4.49 లక్షల రూపాయలు చెల్లించినట్లు వివరించారు. దరిమెల తనకు 2.98 ఎకరాల భూమి మిగిలిందని ఆ భూమిపై కన్ను వేసిన లీలాబాయి, ఫరూక్, రవికుమార్ లు వారికి లేని భూమికి దస్తావేజులు సష్టించేందుకు మేక నవనీతం కష్ణ అప్పారావు, వారి కుమార్తె లక్ష్మీదేవిలు ద్వారా 2007న ఆస్వాదేనా విక్రయ అగ్రిమెంట్ రిజిస్టర్ చేశారని తెలిపారు. ఇది పక్కా మోసమని అందువల్ల ఆ దస్తావేజులు ..5648,5650, 5652,5653 లను పూర్తిగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరినట్లు వివరించారు. గన్నవరంలో భూమాఫియా వ్యక్తులు తిరుగుతున్నారని, వారి యెడల రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు.


పనిలోకి తీసుకోవాలని నిరాహార దీక్ష చేపట్టిన రైల్వే కాంట్రాక్టు కార్మికులు

రైల్వే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని దీక్ష

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే స్టేషన్లో రక్షక్, పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలు పని నుండి ఆపిన కాంట్రాక్ట్ కార్మికులను పనిలోకి తీసు కోవాలని కోరుతూ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడ డిఆర్ఎం కార్యాలయం వద్ద మంగళవారం నుండి నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షలు మూడు రోజులు కొనసాగుతాయని దీక్షలను ప్రారంభిస్తూ యూనియన్ జాతీయ నాయకులు రమేష్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా పని నుండి తొలగించటం చట్ట వ్యతిరేకం అన్నారు. కాంట్రాక్టర్ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంటే రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలు గానీ చేష్టలుడికి ఉండకూడదని చెప్పారు. అనంతరం మొదటిరోజు దీక్షను రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు పాల్గొని దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం నాయకురాలు ఏ కమల, ఇ.వి. నారాయణ, సూరిబాబు, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ పోరాటానికి ఆశా వర్కర్స్ యూనియన్, మట్టి అండ్ లిఫ్ట్ కార్మిక యూనియన్‌లు తమ మద్ధతుని తెలియజేశాయి.

11న దర్గా టూ దుర్గమ్మ పాదయాత్ర

ప్రజాశక్తి - భవానీపురం : రానున్న ఎన్నికల్లో జనసేన ఘనవిజయం సాధించి ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఈనెల 11వ తేదీన దర్గా టు దుర్గమ్మ తల్లి పాద యాత్ర నిర్వహించ నున్నట్లు జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దిన్ (ఐజా) తెలిపారు. మంగళవారం ఈ మేరకు పాదయాత్ర వివరాలతో రూపొందించిన వాల్ పోస్టర్లను ఐజా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, ప్రజా బలంతో పాటు దేవుళ్ళ ఆశీస్సులు కూడా ఉండాలని కోరారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన మైనార్టీ నాయకులు గయాజుద్దీన్ తదితరులు

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేయాలని ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి- నందిగామ : అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు పరచాలని నందిగామ ఆర్డీవో కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా డెవలప్మెంట్ కోఆర్డి నేషన్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయ వాది ఎక్కిరాల హనుమంత రావు వినతిపత్రం అందజేశారు. నందిగామ మండలం కేతవిరునపాడు గ్రామానికి చెందిన లేటు బలంత భూషణం భూమిని వారి వారసులకు తెలియకుండా ఆర్ఎస్ నెంబర్ 184లో ఖాతా నెంబర్ 222కు సంబంధించి 0.062.5 వ్యవసాయ భూమిని, కంచల గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులానికి చెందిన తాడపనేని తిరుపతిరావు, బలంత భూషణం తమ్ముడు వారసులతో, సొసైటీ వారి బాకీకి సంబంధించి బలంత జాన్ వారసులకు అడవి రావులపాడు సొసైటీ వారు రద్దు దస్తావేజు తయారుచేశారని తెలిపారు. తప్పుడు దస్తావేజులతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఆ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుపరిచి, పాసు పుస్తకములు మంజూరు చేయవద్దని, అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై, చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నందిగామ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. భూషణం వారసులు,బలంత మనోహర, జొన్నలగడ్డ రేణుక, కనకపుడి విజయ, బలంత రాజేష్, కనకపుడి రాము, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విమానాశ్రయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఆకుల శ్రీనివాస్ సూచనలకు స్పందించిన ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి - భవానీపురం : గన్నవరం విమానాశ్రయంలో ప్రయాణికుల కోసం వచ్చే స్నేహితులు, బంధువులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు, ఫ్యాన్లు ఏర్పాటు వంటి కనీస మౌలిక సదుపాయాలను కలుగజేసేందుకు కషి చేయాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ మంగళవారం కోరారు. విమానాశ్రయంలో సరైన మరుగు దొడ్లు కూడా లేవని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం రవాణా కోసం బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆకుల పేర్కొన్నారు. విమానాల రాకపోకల వివరాలను తెలియజేసేందుకు వీలుగా ఎల్ఈడి డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయించాలని కోరారు. ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న పై సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు వీలుగా ఈ విషయాన్ని సంబంధిత ఎయిర్ పోర్ట్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని బాలశౌరిని కోరారు. దీనిపై స్పందించిన ఎంపి బాలశౌరి ఆకుల శ్రీనివాస్ తెలియజేసిన సమస్యలను పరిష్కరించాలని ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ దష్టికి తీసుకు వెళ్తానని ఆయనకు తెలియజేశారు.

మరుపిళ్ల చిట్టి పార్కును అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చిట్టినగర్‌లోని 47వ డివిజన్‌లో వున్న మరుపిళ్ళ చిట్టి పార్క్ అభివద్ధికి కట్టుబడి ఉన్నామని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం స్థానిక 47వ డివిజన్‌లో పలు ప్రజా సమస్యలు పరిష్కారానికై పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పర్యటించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అధికారులతో కలిసి డివిజన్‌లో విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరిగిన సమయంలో వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యాయా లేదా అని తెలుసుకునేందుకు పర్యటించినట్లు తెలిపారు. గడప గడప కార్యక్రమం ద్వారా నియోజకవర్గానికి రూ. 18 కోట్లు ప్రత్యేక నిధులు వచ్చాయన్నారు. కొండ ప్రాంతంలో తిరగడం జరిగిందన్నారు. డివిజన్ అభివద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కొంత స్ట్రీట్ లైట్ ఇబ్బందులు వున్నాయని, వాటిని త్వరితగతిన అభివద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగా పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న వెలంపల్లి

ప్రజల ముంగిట్లో ప్రజారంజక పాలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలంలోని అల్లూరు గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98% అమలు చేసి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాల అమలతో ప్రజల ముంగిట్లోనే ప్రజా రంజక పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల ఇళ్ల పట్టాలు మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సష్టించిన వైయస్ జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ

ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ రవీంద్రరావు అధ్యక్షతన నందిగామ నియోజకవర్గ రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్‌తో హౌస్ టూ హౌస్ సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను పరశీలించి సవరణలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేకు నియోజకవర్గంలోని అన్ని పొలిటికల్ పార్టీలు వారు నాణ్యమైన ఓటర్ల జాబితాను రూపొందిచుటకు సహకరించాలని కోరారు. ఓటర్ సర్వే పై టిడిపి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కోట వీరబాబు, సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి ఎఇఆర్‌ఒలు, నియోజకవర్గంలోని పొలిటికల్ పార్టీవారు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ హాజరయ్యారు.

పత్తి సాగులో యాజమాన్య పద్ధతులు

జగ్గయ్యపేట: వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులను పాటిస్తే పత్తిలో మంచి దిగుబడులను సాధించవచ్చునని కషి విజ్ఞాన కేంద్రం సస్య రక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ తెలియజేశారు. మంగళవారం మండలంలోని గండ్రాయి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, గరికపాడు కషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రసం పీల్చే పురుగుల నియంత్రణకు ఎకరానికి 10-15 జిగురు అట్టలు పెట్టుకోవాలని, గులాబీ రంగు పురుగు నిర్ధారణకు 4 నుండి 8 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీకళ ఉద్యాన పంటలపై రైతుల సందేహాలకు తగిన సూచనలను అందజేశారు. రిలయన్స్ ఫౌండేషన్ రైతులకు శాస్త్రవేత్తల సలహాలను ఎప్పటికప్పుడు అందించేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004198800ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామాల్లో అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని గంపలగూడెం ఎంపిపి గోగులమూడి శ్రీలక్ష్మి కోరారు మంగళవారం స్థానిక మండల పరిషత్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. సమస్యలుంటే సున్నితంగా పరిష్కరించు కోవాలని వివరించారు. కార్యక్రమంలో ఎంఇఒ 1 శ్యామ సుందర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల పని సర్దుబాటుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు జేవీబీ కిట్టు పేరుతో మూడువేల రూపాయల విలువైన వివిధ రకాలైన వస్తువులను నాణ్యమైన రీతిలో అందించినట్లు తెలిపారు. వినగడప ఎంపియుపిలో విధులు నిర్వహిస్తున్న హిందీ పండిట్‌ను మరో ప్రదేశానికి మార్చడం పట్ల పిఎసిఎస్ చైర్మన్ పెమ్మిరాజు ఆంజనేయులు అభ్యంతరం తెలియజేశారు. తిరిగి అదే ఉపాధ్యాయుని తమ పాఠశాలకు పంపాలని వివరించారు. ఈ మేరకు సర్దుబాటులో భాగంగా పంపిస్తామని ఎంఇఒ శ్యామసుందర్ హామీ ఇచ్చారు. ఎంపిడిఒ వైపి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న సమస్యలను జిల్లా అధికారి దష్టికి పంపించాలని ఎంఇఒకు తెలిపారు. తహశీల్దార్ జి.బాలకష్ణారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీలక్ష్మీ

గద్దర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: ప్రజా గాయకుడు గద్దర్ మతి ఎంతో బాధాకరమని పలువురు నేతలు పేర్కొన్నారు. ఆదివారం ప్రజా ఉద్యమ వీరుడు గద్దర్ మతి చెందటం పట్ల పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. తన పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆ ఉద్యమంలో పాటలతో రక్తి కట్టించేవారని, అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గురవయ్య, దారా నాగేశ్వరరావు, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, సీనియర్ నేత వేల్పుల రవి కుమార్, జెడ్పీటీసీ నాగమణి ఎంపీపీ గాంధీ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : మండలంలోని నవాబుపేట గ్రామంలో మంగళవారం డాక్టర్.కే.ఎల్ రావు కషి విజ్ఞాన కేంద్రము, గరికపాడు, రిలయన్స్ ఫౌండేషన్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి.జశ్వంత్ రెడ్డి (పశువైద్య విభాగం), డాక్టర్ కే.లక్ష్మి కళ (ఉద్యాన విభాగం), డా.ఎన్.రాజశేఖర్ (సస్యరక్షణ విభాగం)తో పాటు పశు వైద్యులు డాక్టర్ అర్చన, డాక్టర్ అనిల్ పశు సంరక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులు, తిరగ కట్టడం, మూగ ఎద వ్యాధులను గుర్తించి వాటికి వైద్యం అందించారు. పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.జస్వంత్ రెడ్డి మాట్లా డుతూ పశువులకు వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులు వాటి నివారణ చర్యలు గురించి రైతులు అడిగిన సందేహాలకు సలహాలిచ్చారు.

క్రమం తప్పకుండా గర్భిణులకు, చిన్నారులకు టీకాలు వేయాలి

ప్రజాశక్తి - వీరులపాడు : గర్భిణులకు, చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని ఎంపిపి కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. వీరులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, చిన్నారులకు సోమవారం టీకాలు వేయించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండల పరిధిలోని ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి టీకాలు తీసుకోకుండా ఉన్న గర్భిణీ స్త్రీలు, చిన్నారులను గుర్తించి వారికి టీకాలులి అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. టీకాలు తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు క్షయ, పోలియో, ధనుర్వాతం, తట్టు, తో పాటు పలు రకాల వైరస్ వ్యాధులు దరి చేరవని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దీపిక, గౌతమ్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ

ప్రజాశక్తి- తిరువూరు : బాలబాలికలు నిత్యం పౌష్టికాహారం తీసు కుంటేనే రక్తహీనతతో పాటు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉండొచ్చని తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ఎస్ కె.రేష్మ అన్నారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్యం పట్ల విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలు అనే అంశంపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదసులో ఆమె మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పి.సాయిరాం, జెవివి ప్రతినిధి ఎం.రాంప్రదీప్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదం కోరుతూ మానవహారాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : విజయవాడలో బుధవారం జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక బస్టాండ్ సెంటర్లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నాయకులు వాకా రామచంద్ర రావుమాట్లాడుతూ మోడీ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు, బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 44 చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టాలని అన్నారు. రైతు లకు గిట్టుబాటు ధరలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విశాఖ ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాటం చేయాలని ప్రజల హెచ్చరించారు. బిజెపి మతోన్మాద విధానాన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు తొమ్మిది సంవత్సరాల మోడీ పరిపాలనలో కార్మిక కోర్కెలు ఏవి పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు పెంచా పెంచాలని కోర్కెను పెడచెవిన పెట్టారని విమర్శించారు. అసంఘటిత కార్మికులందరికీ పిఎఫ్ పెన్షన్ ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని ,కాంట్రాక్ట్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కొత్త పెన్షన్ పద్ధతిని రద్దుచేసి పాత పెన్షన్ స్కీము పునరుద్ధించాలని, కనీస ఈపీఎస్ పెన్షన్ తొమ్మిది వేలకు పెంచాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ చల్లపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ గంగాభవాని మహమ్మద్ కరిముల్లా అంగన్వాడీ కార్యకర్తలు షేక్ ముంతాజ్ బేగం, షేక్ పంత్ ఆశ వర్కర్ రమ్య,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గట్ల శ్రీను, ఉమామహేశ్వర రావు రిక్షా కార్మికులు కార్మికులు సావార్య, టాక్సీ వర్కర్స్ నంద్యాల రాధాకష్ణ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక, ఉపాధ్యాయ, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కనీస ఈపీఎస్ పెన్షన్ తొమ్మిది వేలకు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని,గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు నిర్వహిం చాలని సిఐటియుజిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసి జిల్లా నాయకులు లింగం ఫిలిప్,ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకుందాం, మోడీని గద్దె దించండి అనే నినాదంతో విజయవాడ అలంకార్ సెంటర్లోని ధర్నా చౌక్ లో జరిగే (మహా పడావ్) మహాధర్నాని జయప్రదం చేయాలనికోరుతూ మంగళ ˘వారం స్థానిక కోనేరు


బందరులో ఆందోళన చేస్తున్న దృశ్యం


బంటుమిల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సెంటర్లో సిఐటియు, ఏఐటీయూసీ, రైతు, వ్యవసాయ, ఉద్యోగ, సామాజిక,మహిళ సంఘాల మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి గోపాలరావు, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి కిషోర్ కుమార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కొడాలి సుజాత, సిహెచ్ విజయలక్ష్మి, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు టి. చంద్రపాల్, ఏపీమునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. **పామర్రు :** విజయవాడ ధర్నా చౌక్ జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పామర్రు సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 9 సంవత్సరాల మోడీ పాలనలో కనీస వేతనాలు అమలు చేయలేదని, మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకం, దేశంలో ప్రాంతీయ విద్వేషాలని పెంచి మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై దాడులను తీవ్రతరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విల్సన్, కె నాగభూషణం, వి పెదబాబు, నాగ సావిత్రి, ఉమారాణి, ఐ రాజు, మరియు స్కీం వర్కర్లు బిల్డింగ్ కార్మికులు పాల్గొన్నారు. **పెనమలూరు :** మహా ధర్నాలో కార్మికులు కర్షకులు ప్రజలు అందరు పాల్గొని మహాధర్నాన్ని జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు పెనమలూరు మండలం ఉపాధ్యక్షులు ఎస్.కె మస్తాన్వలి, కష్ణాజిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి. ఎస్.కె కాసిం, పెనమలూరు మండలం మత్స్య కార్మికుల నాయకులు వాతపల్లి శ్రీరాములు, కష్ణాజిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షులు కొండబాబు, పెనమలూరు మండలం సిఐటి యు నాయకులు అన్నవరపు శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం పెనమలూరు మండలం నాయకులు పెద్దపూడి శ్రీనివాసరావు, పెనమలూరు మండలం సిఐటియు నాయకులు గుంజి నరసయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** విజయవాడలో జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు కార్యాలయం నుంచి సంత బజార్ మీదగా ఎమ్మార్వో ఆఫీస్ నుండి మల్లేశ్వరం వరకు ఈ బైక్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బ్యానర్ కొమ్మలపాటి రవి, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లంకదాసు అజయ్ గోష్, తాపీ వర్కర్స్ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసరావు, కార్పెంటర్ వర్కర్ సీనియర్ అధ్యక్షులు శేషు, సిఐటియు నాయకులు వంగల రాజు, మిసరగడ్డ శ్రీనివాసరావు, ప్రభు, బాజీ, సమీము శ్రీనివాసరావు, నానాజీ, కార్మికులు పాల్గొన్నారు.


పామర్రులో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం


తాడిగడపలో...


చల్లపల్లిలో...


హక్కుల సాధన ఆవిష్కరిస్తున్న దృశ్యం

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థి దశ నుండే వినియోగదారుల చట్టం, వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు.మంగళవారం స్థానిక నోబుల్ కళాశాల ఆడిటోరియంలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వినియోగదారుల చట్టము మరియు వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని, ఇందుకొరకు ప్రతి పాఠశాలలోనూ కన్స్యూమర్ క్లబ్ కార్యక్రమాలు విరివిగా నిర్వహించి విద్యార్థులకు ప్రశ్నించే గుణము, హక్కులు సాధించుకునే విధానం అలవర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో . జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారిణి వి. పార్వతి, మచిలీపట్నం ఉపవిద్యాశా ఖాధికారి యు.వి. సుబ్బా రావు మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్ పాల్గొన్నారు.

పొలాల రీసర్వే సత్వరం పూర్తి చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వమండలంలో కొనసాగుతున్న "జగనన్న శాశ్వత భూహక్కుభూరక్ష"కోసం నిర్వహిస్తున్న పొలాల రీసర్వే కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని ఉయ్యూరు డివిజనల్ రెవెన్యూ అధికారి ఎన్ విజయకుమార్ ఆదేశించారు. ఆయన మొవ్వ మండలములోని చినముత్తేవి గ్రామంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ మండలంలో 11 గ్రామాలలో ప్రారంభించిన రీ సర్వే కేవలం అవిరుపూడి, బార్లపూడిలలో పూర్తయ్యాయని మిగిలిన గ్రామాలైన పెడసనగల్లు, అయ్యంకి, చినముత్తేవి. పెదముత్తేవి, గూడపాడు, కూచిపూడి, పెదపూడి, యద్దనపూడి, పాలంకిపాడులలో కొనసాగుతూనే ఉండటం పై ఆరాతీశారు. వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు సత్వరం పూర్తిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మండల సర్వేయర్.ఏ. కిషోర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కే శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ గోపాలరావు, ఆర్ఐ ఈడే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కులు అందజేత

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలోని కూచిపూడి పిఎసిఎస్.లో సకాలంలో రుణాలు చెల్లించిన 15 మంది రైతులకు సోమవారం సబ్సిడీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ రైతులు 2018 వ సంవత్సరంలో డి .ఈ. డి .ఎస్, డి.డి.ఎస్ రుణాల కింద రూ. 33. 60 లక్షలు తీసుకొని సకాలంలో చెల్లించడంతో వారికి సెంట్రల్ బ్యాంక్ నుంచి వచ్చిన సబ్సిడీ మొత్తం రూ.10,69,400 లను సొసైటీ చైర్.పర్సన్ కైలశ్రీవల్లి, డైరెక్టర్ వెలగం శ్రీనివాసరావులు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.. భట్లపెనుమర్రు లో పదిమంది, కూచిపూడి, యద్దనపూడి లలో ఇద్దరేసి చొప్పున, పెదపూడి లో ఒకరు రుణాలు తీసుకున్న రైతుల్లో ఉన్నారు.

లక్ష్మీపురంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-చల్లపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పారదర్శకంగా సాగుతోందని అవనిగడ్డ నియోజవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. సింహాద్రి రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, చిన్నపాటి వర్షానికి పూర్తమయంగా మారుతుందని వాటిని సిసి రోడ్లుగా మీ హయాంలోనే మార్చాలని ఆయనకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. (ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, పిఎసిఎస్ చైర్పర్సన్ నాని, వైసీపీ నాయకురాలు పందలపాటి లక్ష్మి, ప్రభుత్వ శాఖ అధికారులు, గ్రామ సచివాల యాల మండల కన్వీనర్ ఎడ్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎపిఎన్‌జిఒ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈ నెల 21, 22 తేదీలలో విజయవాడలో జరిగే ఏ.పీ.ఎన్.జీ.ఓ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం గోడపత్రికను అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. చల్లపల్లిలో ఏపీ ఎన్.జీ.ఓ చల్లపల్లి యూనిట్ అధ్యక్షులు తోట సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్.చిన రాట్నాలు, పేర్ని మాధవేంద్రరావు, ఆకుల సాంబశివరావు, విజయకుమార్, ఆర్ఐ కిరణ్ కుమార్, వీఆర్వోలు బెల్లంకొండ గోపీకష్ణ, ముదునూరి అమలేశ్వరావు, కోట కిరణ్, సర్వేయర్ నర్రా లోకేష్, సాంబశివరావు, రాంబాబు, పంచాయతీ రాజ్ ఏఈఈ బొప్పన శ్రీనివాసరావు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును కాపాడుకునేందుకు పోరాటం

ప్రజాశక్తి-గన్నవరం : కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వివిధ ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం గన్నవరం సిఐటియు కార్యాలయంలో సంక్షేమ బోర్డు ప్రాధాన్యత పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా సంక్షేమ బోర్డు నిధులు దారి మళ్ళీ ఇస్తే పెద్ద ఎత్తున పోరాటం చేయగా ప్రభుత్వం దిగి వచ్చి నిధులను తిరిగి జమ చేసిందని గుర్తు చేశారు. కార్మికుల క్లైమ్ లను పరిష్కరించి న్యాయం చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ బోర్డులో ఉన్న రూ. 2,700 కోట్ల రూపాయలు వేరే పథకాలకు మళ్ళించి కార్మికులకు రిక్త హస్తాలు చూపించారని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులకు పనులు లేకుండా పోయినట్లు తెలిపారు. సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పూర్తిగా మద్దతు పలుకుతుందన్నారు. సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు రామరాజు, శ్రీమన్నారాయణ, మహేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బడుగు మరియదాసు,


మాట్లాడుతున్న నాయకులు

శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు చిల్లర రాజేష్, జనసేన జిల్లా నాయకులు రవి వర్మ, జనసేన నాయకులు లక్ష్మణరావు, నాని పాల్గొన్నారు.

సమగ్ర శిక్షాలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : సమగ్ర శిక్షా జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కార్యాలయంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ), అసిస్టెంట్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ పోస్ట్‌లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్,ప్రాజెక్టు చైర్మన్ యస్ ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) ఒక పోస్ట్‌కు గ్రేడ్-2 ప్రదానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, డైట్ లెక్చరర్లు వారి వారి క్యాడర్లలో అయిదు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. అసిస్టెంట్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ (సహాయ సీఎంఓ) రెండు పోస్టులకు స్కూల్ అసిస్టెంట్స్ క్యాడర్ నుండి ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు మాత్రమే ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎం.కె బేగ్ మునిసిపల్ హైస్కూల్, విజయవాడ లోని సమగ్ర శిక్షా కార్యాలయములో దరఖాస్తులను అందజేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

వేగంగా అంబేద్కర్ స్మృతి వనం పనులు

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరం నడిబొడ్డున అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 125 అడుగుల అంబేద్కర్ స్మృతి వనాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వపనిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. అంబేద్కర్ స్మృతి వనం పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారున. స్వరాజ్యమైదానంలోని అంబేద్కర్ స్మృతి వనం పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి కమిషనర్ బంగ్లా లో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపీ.ఐ.ఐ.సీ, కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మృతి వనం పనులు శరవేగంగా జారగాలన్నారు. గత కొన్ని రోజుల నుంచి రాత్రి పూట పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయన్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



ప్రభుత్వ భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయండి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాల ప్రగతిని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 268 గ్రామ సచివాలయాలు, 260 రైతు భరోసా కేంద్రాలు, 239 వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌లు మొత్తంగా 767 నిర్మాణాలను త్వరితగతిన, నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న 100కు పైగా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలరన్నారు. ఇప్పటి వరకు ప్రారంభం కాని, ప్రారంభమై బిలో బేస్‌మెంట్ స్థాయి, రూఫ్ లెవల్ స్థాయిలో ఉన్నవాటిని వేగవంతం చేసి ఫినిషింగ్ దశకు తీసుకురావాలన్నారు. రూఫ్ దశ కంటే తక్కువగా పనులు జరుగుతున్న 70 భవనాలు పెండింగ్‌లో ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. రూఫ్ దశలో 41 ఉండగా, స్లాబ్ దశకు 26 చేరాయని, తుది దశ అయిన ఫినిషింగ్ స్థాయికి 97 భవనాలు చేరుకున్నాయన్నారు. గ్రామ సచివాలయ భవన నిర్మాణాల పనుల ప్రగతిని పరిశీలిస్తూ తిరువూరు నియోజకవర్గంలో 67 భవనాలకుగాను 11, నందిగామ నియోజకవర్గంలో 63 భవనాలకు 7, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 51 భవనాలకు 11, మైలవరం నియోజకవర్గంలో 87 భవనాలకు 11 ఫినిషింగ్ దశలో ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాల నిర్మాణాల పనుల ప్రగతిని పరిశీలిస్తూ తిరువూరు నియోజకవర్గంలో 67 భవనాలకు గాను 13, నందిగామ నియోజకవర్గంలో 65 భవనాలకు 4, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 55 భవనాలకు 9, మైలవరం నియోజకవర్గంలో 73 భవనాలకు 4 ఫినిషింగ్ దశలో ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పనుల ప్రగతిని పరిశీలిస్తూ తిరువూరు నియోజకవర్గంలో 63 భవనాలకు గాను 12, నందిగామ నియోజకవర్గంలో 49 భవనాలకు 7, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 50 భవనాలకు 5, మైలవరం నియోజకవర్గంలో 77 భవనాలకు 3 ఫినిషింగ్ దశలో ఉన్నాయన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ ఎస్ఈ, ఏ నాగేశ్వరరావు డివిజనల్ ఇంజినీర్లు,ఏఈలు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

అక్టోబర్ 2 నుండి క్రీడా సంబరాలు

ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.35 వేలు, రూ.15 వేలు, రూ.5 వేలు, జిల్లా స్థాయిలో రూ.60 వేలు, రూ.30 వేలు, రూ.10 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షలు అందజేస్తామని తెలిపారు. బ్యాడ్మింటన్లో విజేతలకు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, జిల్లా స్థాయిలో రూ.35 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.2 లక్షలు, 1 లక్ష, రూ.50 వేలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. పోటీల నిర్వహణకు తహశీల్దారు, ఎంపిడిఒ, గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో అర్గనైజింగ్ కమిటీలు, పోలీస్, పిఇటి, పిడి, సోషల్ వెల్ఫేర్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది, వార్డు, గ్రామ సచివాలయాలలో స్పోర్ట్స్ కోటలో నియమితులైన ఉద్యోగులు, శాప్ జిల్లా స్థాయి స్టిబందితో టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్లు నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 508 గ్రామ, 104 వార్డు సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జెసిలు డాక్టర్ పి.సంపత్ కుమార్, కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, శాప్ సిఇవో శ్రీనివాసరావు, చీఫ్ కోచ్‌లు అజీజ్, ఝాన్సీ, సబ్ కలెక్టర్ అదితి సింగ్, తిరువూరు ఆర్‌డివో వైవి ప్రసన్నలక్ష్మి, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాసరావు, డిఇఒ సివి రేణుక, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె.అనురాధ, డియంఅండ్‌హెచ్‌వో ఎం.సుహాసిని, జడ్‌పి సిఇఒ జ్యోతిబసు పాల్గొన్నారు.

హింసలేని సమాజాన్ని నిర్మిద్దాం

బయట హింస ఎలా పెరుగుతుందనే ఇతి వృత్తంగా రెండు స్క్రిప్ట్‌ల ద్వారా ప్రదర్శింన ప్రదర్శన విశేషంగా ఆలోచింప చేసింది. రయ్...రయ్యంటూ రణభేరి మోగిస్తూ కదిలింది మహిళల పోరు యాత్ర పాటలు, పొత్తికడుపులో అమ్మ ఉంటుంది నలుగురు కలిసి డ్యాన్స్ వేశారు. మహిళలపై దాడులు, హింసలేని సమాజాన్ని నిర్మిద్దాం, చిన్నారులు, మహిళలను రక్షించుకుందాం అంశంపై చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకోవడమే గాక, ఆలోచింప చేశాయి. రాష్ట్రంలో, దేశంలో మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఐద్వా జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులుచేసిన ప్రసంగాలు విశేషంగా ఆలోచింప చేశాయి. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి ప్రభావతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జాతీయ నాయకులు బృందా కరత్, కోశాధికారి ఎస్ పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి, మధ్యాహ్న భోజనం పథకం కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దయా రమాదేవి, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు అరుణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి.రాణి తదితరులు మాట్లాడారు. ఐద్వా వ్యవస్థాపకుల్లో ఒకరు, మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి, సీనియర్ నాయకులు జి జోయ, ఐద్వా రాష్ట్ర ఆఫీసు బేరర్లు వి సావిత్రి, ఎన్ అలివేలు, వై సత్యవతి, ఎస్‌కె మస్తాన్‌బి, సిహెచ్ రమణి, పి పూర్ణ, డి శ్రీనివాసకుమారి, కె శ్రీదేవి, విజ్ఞానకేంద్రం నాయకులు కె స్వరూపరాణి, ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె సరోజ, స్థానికనాయకులు జి ఝాన్సీ, జి ఆదిలక్ష్మి, కృష్ణాజిల్లా కార్యదర్శి జ్యోతి, గుంటూరు జిల్లా కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

'రాంకో'కు సున్నపురాయిపై ప్రజాభిప్రాయ సేకరణ

వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వారు నీటి కాలుష్యం లేదని చెబుతున్నారని, కానీ ఇప్పటికే గనుల తవ్వకాలతో భూగర్భ జలాల్లో మార్పు వచ్చిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో ఫ్యాక్టరీ పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజలు నీటికి ఇబ్బంది పడితే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని యాజమాన్యం వారు చెబుతున్నారని, అయితే ఆయా ప్రాంతాల ప్రజలు స్వచ్ఛమైన భూగర్భ జలాలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాలుష్యం లేదని చెబుతున్నారని, కాలుష్యం ఉందని చెప్పటానికి జగ్గయ్యపేటలో గల డయాలసిస్ కేంద్రమే సాక్ష్యమన్నారు. ఇప్పటికే జయంతిపురం, రావిరాల, ధర్మవరపాడు తండా గ్రామాల్లో డయాలసిస్ రోగులు ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లోని చిన్నచిన్న పక్షులతోపాటు నెమళ్లపై సైతం ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మైనింగ్ బ్లాస్టింగ్‌తో ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. భవిష్యత్తులో పరిసర ప్రాంత గ్రామాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాలుష్య నియంత్రణ మండలి ఏ ఫ్యాక్టరీలోనూ తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న పరిస్థితి లేదన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో గల గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ కాలుష్యంతో మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఫ్యాక్టరీ సమీపంలో 450 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఐదుగురు విద్యార్థులు ఇటీవల కాలంలో ఆ ఫ్యాక్టరీ నుండి వెలువడిన కాలుష్యంతో అస్వస్థతకు గురయ్యారని గుర్తుచేశారు. ఆఫ్యాక్టరీని తొలగిస్తామని యాజమాన్యం చెప్పుతున్నా ఇంతవరకు తొలగించలేదన్నారు. వెంటనే గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఆయా గ్రామాల వారు నిరుద్యోగుల వివరాలు తమకు ఇవ్వాలని, గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతున్నారని పేర్కొన్నారు. గ్రీన్‌టెక్‌ను డిసెంబరులో తొలగిస్తామని యాజమాన్యం వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో దానిని డిసెంబరులో తొలగిస్తారని చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడిన ప్రతి ఒక్కరు చెప్పిన అంశాలను వీడియో ద్వారా రికార్డ్ చేశామని, సంబంధిత వీడియోను ఢిల్లీకి పంపుతామని తెలిపారు. ఢిల్లీ నుండి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ ప్రెసిడెంట్ రవిశంకర్, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తహశీల్దారు సూర్యారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'పిఎం స్వానిధి'ని సద్వినియోగం చేసుకోండి

నిర్వహించేకునే వారికి ఈ పథకం వరం లాంటిదన్నారు. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కె. ప్రియాంక మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా అందిస్తే బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రుణాలను సకాలంలో చెల్లిస్తున్న లబ్ధిదారులను, రుణాల మంజూరులో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కొత్తపేట), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అజిత్ సింగ్ నగర్), ఇండియన్ బ్యాంక్ (మైక్రో సాట్)లను ఘనంగా సన్మానించారు. విఎంసి అదనపు కమిషనర్ కె. శకుంతల, స్టేట్ మిషన్ మేనేజర్ ప్రభావతి పాల్గొన్నారు.

పలువురికి జరిమానా

ప్రజాశక్తి - వియవాడ : సర్కిల్-3 కార్యాలయంలో మంగళవారం మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి.విజయ్ కుమార్ రెడ్డి పలువురికి జరిమానా విధించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొని చెత్త రోడ్లపై వేసేవారు, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టేవారు, రోడ్ల పైన పెంపుడు జంతువుల్ని వుంచు వారు, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించుచున్న వారిపై కేసులు పెట్టి మొత్తం 17 మందిపై మొబైల్ కోర్టులో చార్జి సీటు దాఖలు చేశారు. దీంతో న్యాయ మూర్తి వారి రూ.7,300 అపరాధ రుసుం విధించారు.

మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ -3 కృష్ణ, హెల్త్ ఆఫీసర్ -3 ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ సూపర్వైజర్-3 సోమరాజు పాల్గొన్నారు.

విద్యుదీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : టిడ్కో గహ సముదాయాల్లో అన్ని మౌలిక సదుపాయాల కల్పన పూర్త యిందని, అయితే వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, విద్యుదీకరణ పనులు రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 32 వ డివిజన్ లోని గో సంఘం, రుద్రవరం పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న టిడ్కో గహ సముదాయాలను ఇంజనీర్లు, పలువురు లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. మౌలిక సదుపాయాల పనుల పురోగతి, పెండింగ్ పనుల పూర్తిచేయడం, ఎస్టీపీల నిర్మాణాలపై అధికారులతో కలెక్టర్ పి. రాజాబాబు సమీక్షించారు.గో సంఘం వద్ద 864 ఫ్లాట్లు, రుద్రవరం లోని 1440 టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు, రోడ్ల నిర్మాణం, విద్యుత్, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక వసతుల కల్పన పూర్తయిందని అయితే వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం మరో రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని, ఆయా పనులకు సంబంధించిన పురోగతి ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రుద్రవరంలోని 21 బ్లాకులు, 1008 ఫ్లాట్స్ తుది దశ పనులు రివర్స్ టెండరింగ్ ప్రక్రియలో మొదలు పెట్టాలన్నారు, వాటర్ ట్యాంక్ నిర్మాణం, విద్యుద్దీకరణ పనులను రెండు నెలల్లో పూర్తి చేస్తేనే సకాలంలో



గహాలను లబ్ధిదారులకు అందించగలమని, ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకొని పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీవో ఐ. కిషోర్, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. చిన్నోడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీవిద్య పాల్గొన్నారు.



ఉయ్యూరులో గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గద్దర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- ఉయ్యూరు : ప్రజా గాయకుడు గద్దర్‌కు ఉయ్యూరు పట్టణంలో సోమవారం రాత్రి ఘన నివాళులు అర్పించారు. ఉయ్యూరు ప్రధాన సెంటర్లో జరిగిన ఈ నివాళి కార్యక్రమంలో పలు సంఘాల నేతలు ఉయ్యూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సోలె సురేష్ బాబు, ఒకటో వార్డు కౌన్సిలర్ గుంజా సుధాకర్ మూడో వార్డు కౌన్సిలర్ తెనాలి పద్మ, కలువపాముల సర్పంచ్ పోనుగుమాటి బాలస్వామి మద్రివాడ సర్పంచ్ వంపుగడవల ఫ్రాన్సిస్(పండు) పంతగాని రమేష్ , పినమాల నాగ కుమార్, ఎంజి రవి, మట్ట జగన్, పెగ్గం ప్రసాద్ రావు, కెవిపిఎస్ నాయకులు బంద్రపల్లి రాజేష్, కాటూరి రెన్నా ,నిమ్మకూరు అవినాష్ ,మట్టా స్టాలిన్ ,దిరిశం రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ లో అంబేడ్కర్ సెంటర్ లో మంగళవారం సాయంత్రం దళిత జెఏసీ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ వై నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ శరత్ కుమార్, పీతా మెహర్ బాబు,ఏసుపాదం, కె ఏసోబు, కె దేవిడ్,డి మైకేల్,షేక్ ఆదాం,రాంబాబు తదతరులు పాల్గొన్నారు.

సివిల్ కోడ్‌తో నష్టాలు

ప్రజాశక్తి-గన్నవరం : సిఐటియు ఉంగుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. టీచర్ కళ్ళం వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సివిల్ కోడ్ వల్ల కలిగే నష్టాలను ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కే రామరాజు, మధ్యాహ్న భోజన కార్మికులు నాగలక్ష్మి , మధ్యాహ్న భోజన కార్మికుల మరియు ఆశ బిల్డింగ్ రంగం, ఆటో రంగం మొత్తం 18 మంది పాల్గొన్నారు.

ప్రజలకు ఆటంకం లేకుండా రోడ్డు పనులు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజల రాకపోకులకు ఇబ్బందులు లేకుండా కేటీ రోడ్డులో డివైడర్ నిర్మాణ పనులు చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు సంబంధిత విఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానికులు తమ ఇబ్బందులను కార్పొరేటర్ సత్యబాబు దృష్టికి తెలియపరచడంతో మంగళవారం ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించి స్థానిక ప్రజల ఇబ్బందులను నగరపాలక సంస్థ అధికారుల దష్టికి తెలియపరిచారు. దీనిపై స్పందించిన అధికారులు పరశు రామయ్య వీధివైపు రాకపోకలు సాగించేలా పాత మార్గాన్ని వదలటం జరిగింది. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ మూడేళ్ల క్రితం ప్రారంభించిన కేటీ రోడ్డు పనులు వన్‌టౌన్ ప్రజలకు ఎన్నో ఇబ్బందులు, అగచాట్లకు గురిచేసిందని తెలిపారు. కేటీ రోడ్డు ఎత్తు పెరగడం వల్ల తూర్పు వైపు ఉన్న వీధులు చిన్నపాటి వర్షాలకి జలమయం అవుతున్నాయని, స్థానిక ప్రజలు ఇబ్బందులను జులై 31 జరిగిన కౌన్సిల్లో ప్రతిపాదన ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం



డివైడర్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

డివైడర్ పనులు చేపట్టడం వల్ల ప్రజల రాకపోకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కేటీ రోడ్డు ఇరువైపులా మరియు డివైడర్ మధ్యలో కాలుష్య నివారణకు పచ్చదనం మెరుగుదలకు మంచి మొక్కలు ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా చేయాలని కోరారు. స్థానిక పెద్దలు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు కే. సూరిబాబు, పి. రాజు పాల్గొన్నారు.



అవార్డు రావడంపట్ల అభినందనలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతు సంక్షేమం కోసం సహకార బ్యాంకులు రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నాయని సహకార బ్యాంక్ అధ్యక్షులు మైనేని కోటేశ్వరావు అన్నారు. ఇటీవల విజయవాడలోజరిగిన సహకార వజ్రోత్సవం కార్యక్రమంలో మైనేని కోటేశ్వరరావు రైతుల నుంచి వందశాతం రుణాలు రికవరి చేసినందుకుగానూ మంత్రి కాకాని గోవర్ధన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రశంసాపత్రం,షీల్డ్‌ను సిబ్బందితో పంచుకున్నారు. ఈసందర్భంగా పలువురు ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొంటి జయలక్ష్మి, గురువేదపల్లి ప్రభాకర్ రావు, సహకార బ్యాంకు కార్యదర్శి పోరంకి మనోజ్ వర్మ, వేజెర్ల పద్మావతి, గంట రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు

కొడాలి వ్యాఖ్యలు హాస్యాస్పదం : జనసేన

ప్రజాశక్తి-గుడివాడ : జనసేనకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని సలహాలు ఇవ్వడం హస్యస్పదంగా ఉందని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ గుడివాడ ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన విలేకర్ల సమావేశంలో కొడాలి నాని పవన్‌కళ్యాణ్‌కు ఉచిత సలహాలు ఇవ్వడం మానుకోవాల న్నారు. బస్సులు నుండి 2000 కోట్లు సంపాదించి గుడివాడను అభివద్ధి చేయకుండా పవన్‌కళ్యాణ్‌కు సలహాలు ఇవ్వడం సిగ్గుచేట్టాన్నారు. ఈ సమావేశంఓ జిల్లా కార్యదర్శి కొదమల గంగాధరరావు, నాయకలు మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, వేమూరి త్రినాధ్, జేమ్స్, బుడమా రాజు, సుంకర వెంకట్, పదాల పూర్ణ, వరుపుల శ్రీను, భాను తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 15 న భారతదేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుటకు పోలీస్ మైదానం సిద్ధం చేయాలని, అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల నిర్వహణకు వేదిక సిద్ధం చేయాలని, తగిన విధంగా అలంకరించాలని, సీటింగ్ ఏర్పాట్లు, విఐపి లకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని శానిటేషన్, తాగునీటి



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు, తదితరులు

సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి, రెవిన్యూ, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ఏఎస్పి శ్రీహరి బాబు, డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు, ఏఆర్ఏఎస్పి ఎస్ వి డి ప్రసాద్, డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, డ్వామా పీడీ జీవి సూర్యనారాయణ పాల్గొన్నారు.

15 కల్లా వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

వైద్య కళాశాల నిర్మాణ పనులు మరింత వేగవంతం చేసి ఈనెల 15వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వైద్య కళాశాల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల నిర్మాణ పనులు కొన్నింటిలో పురోగతి సరిగా లేదన్నారు.ముఖ్యంగా సిసి టీవీలు, వెంటిలేటర్లు, లిఫ్టులు,పి ఏ సిస్టం, యుపిఎస్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు తదితర సామాగ్రిని వెంటనే తెప్పించి భవనాల్లో బిగించాలన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మరలా సమీక్షిస్తారని ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈనెల 15వ తేదీ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ. డి.బలరామిరెడ్డి, ఈ ఈ డి.రవీంద్రబాబు, సి బి ఆర్ ఈ. డిప్యూటీ మేనేజర్ ఏ శివకుమార్, డి ఈఈ ఎం. నళిని, ఏఈ వి. కిరణ్, విద్యుత్ శాఖ ఈఈ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓటర్ల అవకతవకలపై సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఓటర్ల నమోదులు అవకతకులపై బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్నికల సర్వేలో ఓటర్ల వివరాలను ఆయా రాజకీయ పార్టీలు అందించాలని రిటర్నింగ్ అధికారి పీ పార్వతి సూచించారు. మంగళవారం అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో లేని వాటర్లను గుర్తించి బిఎల్వోలకు సమాచారం ఇవ్వాలని, అదే విధంగా చనిపోయి ఊరువద లి వెళ్లిపోయిన వారి వారి ఓట్లు ఓటర్ల లిస్టులో ఉన్నట్లయితే వారి వివరాలను కూడా తెల పాలన్నారు.

నూతన పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయాలి

చల్లపల్లి గ్రామపంచాయతీ శివారు గంగులవారి పాలెం నుండి డాక్టర్ బి.ఆర్.కె. ప్రసాద్ హాస్పిటల్ వరకు 800 ఓట్లు ఉన్నాయని, వీరంతా చల్లపల్లిలోని పడమర వీధి రెండు కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లి ఓట్లు వేయవలసి వస్తుందని సిపిఎం, సిపిఐ నాయకులు అన్నారు. గంగుల వారి పాలెం లో స్కూల్ భవనం అంగన్వాడి బిల్డింగ్ కూడా ఉన్నాయని అదేవిధంగా లక్ష్మి పురం పంచాయతీ శివారు చింతలమడ ఎస్సీ కాలనీలో వెయ్యి మంది ఓటర్లు ఉన్నారని సామాజిక భద్రత దష్ట్యా ఆ ప్రాంతంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యద్దనపూడి మధు, సిపిఐ జిల్లా కమిటీ నాయకులు అడ్డాడ ప్రసాద్, వైసిపి నాయకులు సింహాద్రి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, భోగాది రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిడ్ల రాఘవులు పాల్గొన్నారు

కాలువకు పూర్థిస్థాయిలో నీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : రైతులు వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టాలని ఇరిగేషన్ డి ఈ రవికిరణ్ కోరారు. మంగళవారం కోడూరు ఈస్ట్ ఛానల్ 15,16 పంట కాలువలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు. రైతులు వేగవంతంగా నారుమడులు పోసుకుని వ్యవసాయ పనులు చేపట్టాలని కోరారు. పలువురు రైతులు ఆకుమడులకు నీరు అందడం లేదని కాలువలకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన డిఈ రెండు రోజుల్లో కాలువల రీడింగ్ పెరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. వీరి వెంట కోడూరు ఏఈ విజయ్, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

స్కాలర్‌షిప్పులు విడుదల చేయాలని వినతి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల కావాల్సిన ముస్లిం మైనారిటీలు విద్యార్థుల స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక ప్రతినిధి ఎండి సదద్దిన్ ఖురోషి డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు మార్గంలో రావాల్సినవి ఇంత వరకు విడుదల రాలేదన్నారు. విద్యార్థుల ఇబ్బందుల్ని దష్ఠిలో ఉంచుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు పి రాజా బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి మునీర్, ఎండి అరిఫ్, నూరుల్లా, పప్పడే జమాల్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధిపై మాట్లాడాలి : టిడిపి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడనియోజకవర్గ అభివద్ధి గురించి మాట్లాడలేని కొడాలి నాని రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు అసిలేటినిర్మల విమర్శించారు. మంగళవారం గుడివాడ నెహ్రుచౌక్ లో టీడీపి నాయకులు వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు ఫుట్ పాత్ పై అడ్డదిడ్డంగా పెరిగిన మొక్కలను టీడీపి నాయకులు కత్తిరించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ గుడి వాడలో ఏ వీధి చూసినా సమస్యలు దర్శనం ఇస్తున్నా యన్నారు. ఫుట్ పాత్ పై పిచ్చిమొక్కలు ఇష్టానుసారం పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారినప్పటికి పట్టించుకోని కొడాలి నాని రాష్ట్ర రాజకీయాలు, టీడీపి అధినేత చంద్రబాబుపై విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు.తెలుగు మహిళలు మల్లికా భేగం, మెటోర, నత్తా భూలక్ష్మి, టీడీపి నాయకులు గడ్డం ప్రకాష్ దాస్, అందుగుల ఏసుపాదం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపార విస్తరణకు అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ ప్రణాళిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న నిర్మాణ సామగ్రి తయారీదారు అపర్ణ ఎంటర్‌ప్రైజెస్, తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు, ప్రణాళికలను రుపొందినట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మంగళవారం మాట్లాడారు. పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికనుగుణంగా చేస్తున్న తమ విస్తరణకు మద్దతుగా ఆర్థిక సంవత్సరంలో రూ. 150 కోట్ల పెట్టుబడి పెట్టనుందనీ అన్నారు.. ఈ వ్యూహాత్మక నిబద్ధత శక్తివంతమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చే అగ్రశ్రేణి ఉత్పత్తులు, సేవలను అందించడంలో కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావానికి నిదర్శనం అన్నారు.. హైదరాబాద్‌లోని రుద్రారంలో అత్యాధునిక యూపీవీసీ సదుపాయాన్ని నెలకొల్పేందుకు కంపెనీ రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అదనంగా, అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ టైల్స్, రెడీ-మిక్స్ కాంక్రీట్, అల్యూమినియం వ్యాపారాలను విస్తరించడానికి మరో 50 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనుంది అన్నారు.. పట్టణీకరణ, మౌలిక సదుపాయాల అభివద్ధి, రియల్ ఎస్టేట్‌కు పెరుగుతున్న డిమాండ్ వంటి కారణాల వల్ల నిర్మాణ సామగ్రి పరిశ్రమ అద్భుతమైన వద్ధిని సాధిస్తోంది అని తెలిపారు.

31 మందికి ఉద్యోగాలు...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, సీడాప్ సంయుక్త ఆధ్వ ర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేం దుకు విజయ వాడ జిల్లా ఉపాధి కార్యాల యంలో మంగళ వారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 31 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు తెలిపారు. ఈ మినీ జాబ్ మేళ లో 4 కంపెనీలు మాస్టర్ మైండ్స్, ఫినో పేమెంట్ బ్యాంక్, మాత్రే హ్యూమన్ రిసోర్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రాపిడో పాల్గొన్నారనీ తెలిపారు, హాజరైన 76 మంది అభ్యర్థుల నుంచి 31 మందిని వివిధ కొలువులకు ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి.నరేశ్ కుమార్, ప్లేస్మెంట్ అధికారి మోహన్, యంగ్ ప్రొఫెషనల్ కె. కష్ణ కిశోర్, లావణ్య, నరేశ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


జాబ్‌మేళాకు హాజరైన యువత

21, 22 తేదీల్లో ఎపిఎన్‌జిఒ మహాసభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉద్యోగ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఏపి ఎన్జివో అసోసియేషన్ 21వ రాష్ట్ర మహా సభలను నిర్వహిం చడం జరుగు తుందని ఉద్యో గులు వేలాదిగా తరలి వచ్చి మహా సభలను విజయ వంతం చేసేందుకు జిల్లా నగర శాఖ కార్యవర్గ సభ్యులు భాధ్యత తీసుకోవాలని ఏపిఎన్జివో నేత ఎ. విద్యాసాగర్ కోరారు. ఏపిఎన్జివో అసోసియేషన్ నగర శాఖ కార్యవర్గ సమావేశం మంగళవారం విజయవాడ లోని ఏపి ఎన్జివో హెూం నందు నిర్వహించారు. సమావేశానికి ఏపి ఎన్జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ముఖ్య అతిగా హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను ఈనెల 21, 22 తేదిలలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే కౌన్సిల్ సమావేశాలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలు డిమాండ్లపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న విద్యాసాగర్

మినీ గోకులం షెడ్డు నిధులు ఇక రానట్లేనా...?

ప్రజాశక్తి - నందిగామ : పాడి రైతులకు అండగా ఉండేందుకు గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మిని గోకులం నిర్మాణ షెడ్ల నిధులు నాలుగేళ్ల నుండి రాకపోవటంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాడి పశువులు ఎక్కువగా ఉండే మండలాల్లో 10 నుండి 15 యూనిట్లు చొప్పున అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. రెండు పశువులుండే గోకులానికి రూ.లక్ష, నాలుగుంటే రూ.1.5లక్షలు, ఆరు పశువులు ఉంటే రూ.1.8 లక్షలు చొప్పున మంజూరు చేశారు. పశుపోషకులతో పాటు నిరుద్యోగ యువకులు ఆకర్షితులయ్యారు. తమ వాటాగా రూ.10,15,18 వేలు చెల్లించి మినీ గోకులాలు నిర్మించుకున్నారు. అప్పటి సమయంలో ఎన్నికలు వచ్చి కొత్త ప్రభుత్వం రావటంతో నిధులు విడుదల ఆగిపోయాయి. లబ్ధిదారులు ఆందోళనకు గురయ్యారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 2018లో 930 యూనిట్లు మంజూరు కాగా పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. నందిగామ మండలంలో 16, చందర్లపాడు మండలంలో 49, కంచికచర్ల మండలంలో 40, వీరులపాడులో 66, జగ్గయ్యపేట మండలంలో 38, వత్సవాయిలో 13, పెనుంచిప్రోలు మండంలో 17 షెడ్లు నిర్మించారు. లబ్ధిదారుల వాటా 10 శాతం, ఆయా వర్గాలకు చెందిన కార్పొరేషన్లు, పశు సంవర్ధక శాఖ 20, ఉపాధిహామీ నిధులు 70 శాతం ఖర్చు చేసేలా అనుమతులిచ్చారు. రెండు నియోజకవర్గాల్లో 269 మంది మినిగోకులాలు నిర్మించుకున్నారు. రావాల్సిన నిధులు కోసం వీరంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం పథకం గురించి అధికారులు ఏమి చెప్పలేకపోతున్నారు. నివేదికలు పంపామని, సాంకేతిక కారణాలు వల్ల నిధులు చెల్లించలేకపోయామని, జాప్యం జరుగుతుందని కుంటి సాకులు చెప్తున్నారు. అప్పులు చేసి షెడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు కోర్టును ఆశ్రయించారు. తాము ఇచ్చిన డిడీ మొత్తం అయినా చెల్లించాలని అధికారులు చుట్టూ తిరుగుతున్నారు.


నందిగామ మండలంలో నిర్మించిన మిని గోకులాల షెడ్లు

తెలుగు సాహిత్యానికి ఎనలేని చరిత్ర

- తిరువూరు ప్రభుత్వ కాలేజీలో జాతీయ స్థాయి వర్కుషాపు
- హాజరయిన సాహితీ ప్రముఖులు
- తెలుగు సాహిత్యం పై సుదీర్ఘ చర్చ

ప్రజాశక్తి - తిరువూరు : సాహితీ చరిత్రలో తెలుగు సాహిత్యానికి ప్రత్యేక స్థానం ఉందని పలువురు తెలుగు సాహితీవేత్తలు పేర్కొన్నారు. సాహిత్య ప్రక్రియలో వచ్చిన మార్పులపై కూలంకషంగా చర్చించారు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాహిత్య ప్రక్రియలపై జాతీయస్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుశీల రావు అధ్యక్షత వహించారు. ఆంధ్ర, తెలంగాణ నుంచి పలువురు తెలుగు అధ్యాపకులు, విమర్శకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆంధ్ర లయోలా కాలేజీ తెలుగు శాఖ అధిపతి డాక్టర్ కోలా శేఖర్‌నాటక సాహిత్యం అనే అంశంపై మాట్లా డుతూ భారతీయులు నాట కానికి ఎంతో ప్రాధా న్యాన్ని ఇచ్చారని తెలియజేశారు. సంస్కృతంలో గొప్ప నాటకాలు వెలువడ్డాయని, కానీ ఎందువల్లనో ప్రాచీనాంధ్ర సాహిత్యంలో నాటకం ఆదరణ పొందలేకపోయిందని పేర్కొన్నారు. పి.బి సిద్ధార్థ కాలేజీ తెలుగు విభాగాధిపతి డాక్టర్ నందనవనం శివకుమార్ సాహితీ విమర్శను స్థూలంగా పరిచయం చేశారు. నందిగామ కె.వి.ఆర్ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ చాట్ల కిషోర్ మాట్లాడుతూ భారతీయ సాహిత్యంలో పూర్వం పంచతంత్ర కథలు, కాశీ మజిలీ కథలు, వంటివి జానపద సాహిత్యంలో కాంభోజరాజు కథలు, పల్నాటి వీర కథలు ఉండేవి, కానీ ఇప్పుడు చెప్పుకునే కథానికకు గతంలోని కథలకు సంబంధం లేదని వివరించారు. సత్తుపల్లి ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖధిపతిగా ఉన్న డాక్టర్ మాధవి నవలా సాహిత్యం గురించి మాట్లాడుతూ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులోనికి వచ్చిన ప్రక్రియ నవల అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ అబూబకర్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. హిందీ శాఖాధిపతి రఘురాం ప్రసాద్ ఈ కార్యక్రమానికి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇతర శాఖల అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


వర్క్‌షాప్‌నకు హాజరైన ప్రముఖులు

రూ.50 కోట్లతో కృష్ణాజలాలు: ఎంఎల్ఎ రక్షణనిధి

ప్రజాశక్తి ఎ.కొండూరు -: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి శాశ్వత పరిష్కారానికి రూ.50 కోట్లతో ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుండి పైప్‌లైన్ ద్వారా ఎ.కొండూరు మండలానికి కష్ణాజలాలు రప్పించి ఇంటింటికి కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నట్లు తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల తిరువూరు పర్యటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎ.కొండూరు మండలంలో కిడ్నీవ్యాధి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కషి చేస్తున్నట్లు, అందుకుగాను తండా గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన కష్ణా జలాలు అందించేందుకు రూ 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని 16 తండాల ప్రజలకు సింథటిక్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయించి, ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్స్‌ను నియమించి వ్యాధులు ప్రబలకుండా సర్వే చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సన్నా చిన్న కారు రైతుకు మేలు చేయాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో తండాల్లోని అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చనున్నట్లు తెలిపారు. తిరువూరు విజయవాడ జాతీయ రహదారి నుండి కేశ్యా తండా వరకు త్వరలో బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యా గనియా, మండల వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్ధం పద్మ, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ అమీన్, ఎంపీడీవో కే ఏ ఎస్ రవికాంత్, ఎంఈఓ ఎం. రాజశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ సాంబశివరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మి, విద్యుత్ ఏఈ నాగేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు అన ధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పిఏసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - విస్సన్నపేట: యుటిఎఫ్ మండల యూనిట్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం విస్సన్నపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ మాజీ గౌరవ అధ్యక్షులు డి.శ్రీనివాస రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బోల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకష్ణారెడ్డి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.చైతన్య, పి.నాగరాజు, కార్యదర్శులు కె.రాజశేఖర్, కె.వెంకటేశ్వరరావు, చంటి పాల్గొన్నారు.

16 నుండి అద్వైత ట్రేడ్ ఫెయిర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అపెరల్ మ్యానుఫ్యాక్టరర్స్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో ఆగస్ట్ 16 నుండి 19 వరకు ట్రేడ్ ఫెయిర్ నిర్వహించ నున్నట్లు అసోసియేషన్ వ్యవస్థాపకులు దర్మేష్ నందు తెలిపారు. నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. దేశంలోని ప్రసిద్ధి చెందిన దుస్తుల తయారీదారులు, పాల్గొంటారన్నారు. ఆంధ్ర, తెలంగాణ నుండి వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. చెన్నైలోని ట్రేడ్ సెంటర్‌లో జరుగుతుందని అన్నారు. ఈ ట్రేడ్ ఫెయిర్‌లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, ప్రాంతాలనుండి రిటైలర్లు హాజరు కానున్నారని తెలిపారు. రానున్న పండుగ సీజన్లో కొత్త డిజైన్స్, స్టైల్స్, అందించనున్నట్లు తెలిపారు. సుమారు 250 కంటే ఎక్కువ బ్రాండ్స్ వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్ జయరామ్

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో రెండవ వార్డ్‌లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎస్ జయరాం పర్యటించారు. వార్డులోని మక్కా మసీద్, చెరువు బజార్,అశోక్ నగర్, భారతి నగర్ లలోని వీధులలో తిరుగుతూ అక్కడ జరుగుచున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. వార్డులోని ప్రధాన కాలవలలో ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని, మురుగునీరు నిలిచి ఉన్న డ్రెయిన్లలో పూడిక తీయించి సున్నం, బ్లీచింగ్‌తో పాటు మలాతిన్ చల్లించాలని సిబ్బందికి సూచించారు. వార్డులోని అక్కడక్కడ మురుగు నీరు నిల్వ ఉండుట వలన దోమల లార్వా వద్ధికి ఆవాసాలుగా మారి దోమల సమస్య అధికముగా ఉన్నదని స్థానికులు కమిషనర్ దష్టికి తీసుకురాగా, ఆయా వీధులను పరిశీలించి మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ పనులను నిర్వహించి దోమలను లార్వా దశలోనే నిర్మూలించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తానురి రాము, మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జే.ఫణి శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.